క్లుప్తంగా

మధిర ఎంపీడీఓగా సిలార్ సాహెబ్

మధిర: మధిర ఎంపీడీఓగా సిలార్ సాహెబ్ రానున్నారు. మధిర ఎంపీడీఓగా పని చేస్తున్న కుడుముల విజయభాస్కర్ రెడ్డి అనారోగ్య కారణాలతో జిల్లా కేంద్రానికి సమీపంలో ఉండే మండలానికి బదిలీ చేయాలని గత నెలలో ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయనను కామేపల్లికి బదిలీ చేయగా ఆయన స్థానంలో కామేపల్లిలో పనిచేస్తున్న సిలార్ సాహెబ్‌ను మధిర మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 5 తర్వాత నూతన ఎంపీడీఓ బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది.

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాల్సిందే..



రాస్తారోకోలో పాల్గొన్న నాయకులు, రైతులు

తల్లాడ: అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేయాలనే డిమాండ్‌తో గురువారం రాస్తారోకో నిర్వహించారు. తల్లాడ మండలం రంగంబంజర లో రాష్ట్రీయ రహదారిపై నిర్వహించిన ఈ రాస్తారోకోలో భాగంగా మొలకెత్తిన వడ్లకు నిప్పుపెట్టారు. కాగా, రాస్తారోకోతో కల్లూరు, తల్లాడ వైపు భారీగా వాహనాలు నిలిచిపోయాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటూరి మానవతారాయ్ తొలుత రగంబంజరలో కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలతో ధాన్యం తడిసిపోయి మొలక వస్తున్నందున ఎలాంటి ఆంక్షలు విధించకుండా మద్దతు ధరతో కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు, రైతులు ధర్మసోత్ దశరథ్‌నాయక్, మోడెం రామకృష్ణారెడ్డి, ఎల్లంకి కమలాకర్‌రావు, గాజుల రాజబోయిన నరసింహారావు, పాకాల పాటి నరసింహారావు, కొమ్మూరి రామ్మూర్తి, ఆదినారాయణ, బాలనాయక్ పాల్గొన్నారు.

బాబాకు ప్రత్యేక పూజలు



బాబా ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

ఎర్రుపాలెం: మండలంలోని తక్కెళ్లపాడు, భీమవరం, ఎర్రుపాలెం గ్రామాల్లో వేంచేసి ఉన్న సాయిబాబా మందిరాల్లో గురువారం ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. శ్రీసాయి బాబా వారికి పంచామృతాలతో అభిషేకాలు చేశారు. మండలకేంద్రంలోని సాయిబాబా ఆలయంలో అంకితరెడ్డి–నిరూషా దంపతులు, రామకోటి ప్రసాద్–లక్ష్మీప్రసన్న దంపతులు భక్తులకు అన్నదానం చేశారు. ఈ వేడుకలో ఆలయ కమిటీ సభ్యులు వెంకటస్వామి, సుబ్బారావు, శ్రీనివాసరావు ఉన్నారు.

గొర్రెల మందపై వీధి కుక్కల దాడి

కారేపల్లి: గొర్రెల మందపై వీధికుక్కలు దాడి చేయటంతో.. ఒక గొర్రెపోతు మృతి చెందగా, మరికొన్నింటికి గాయలయ్యాయి. కారేపల్లిలోని ఇల్లెందు రైల్వే గేటు సమీపాన గురువారం వీధి కుక్కలు అక్కడి గొర్రెల మంద, కోళ్ల గుంపులపై దాడికి పాల్పడ్డాయి. ఈ ఘటనలో కారేపల్లి రైతు ముండ్ల ఏకాంబరానికి చెందిన ఒక గొర్రెపోతు మృతి చెందగా, రెండు గొర్రెలకు గాయాలయ్యాయి.

విద్యుత్ సౌకర్యం కల్పించిన నాయకులు

చింతకాని: మండలంలోని నాగిలిగొండ గ్రామానికి చెందిన సంపసాల పిచ్చమ్మ అనే నిరుపేద వృద్ధురాల ఇంటికి విద్యుత్ సౌకర్యాన్ని బీఆర్ఎస్ నాయకులు గురువారం ఏర్పాటు చేశారు. గత కొంతకాలంగా వృద్ధురాలు విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా విద్యుత్ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చాట్ల సురేష్, నాయకులు రామకృష్ణ, గద్దం శ్రీను, ఎంపీటీసీ బగవాన్ పాల్గొన్నారు.


నేడు శ్రీలక్ష్మీ నరసింహస్వామి కల్యాణం

ఏన్కూరు: మండలంలోని గార్లఒడ్డులో శుక్రవారం శ్రీ లక్ష్మీనర్సింహస్వామి కల్యాణం నిర్వహించనున్నట్లు ఈఓ శేషయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి 12:30 యాగశాల ద్వారా తోరణపూజ, బలిప్రదానం, రాజభోగము, మంగళాశాసనము, వేదవిన్నపము, తీర్థప్రసాదవితరణ, శ్రీవిష్ణు సహస్రనామ పారాయణము, నిత్య హోమము, బలిహరణము తదితర ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుంది. సాయంత్రం 6:30 గంటలకు స్వాతీ నక్షత్రయుక్తులా లగ్నమున శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కల్యాణం నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపను పొందవలసిందిగా కోరారు.

మాను.. ప్రాణాలేం కాను ?

- రహదారుల వెంట ఎండిన వృక్షాలు
- ప్రమాదాలకు గరవుతున్న వాహనదారులు
- పట్టించుకోని అధికారులు
- ఆందోళనలో ప్రయాణికులు





ఎండిన కొమ్మలతో ప్రమాదకరంగా ఉన్న వృక్షాలు

ముదిగొండ: రహదారి వెంట ఉన్న వృక్షాలు ఎండి ప్రమాదకరంగా మారాయి. ముదిగొండ పారిశ్రామిక ప్రాంతంలో ఖమ్మం–కోదాడ ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న చెట్లు కొన్ని ఎండిపోయి ప్రమాదకరంగా మారాయి. మరికొన్ని చెట్లు మానులుగా మారి రహదారిపై విరిగిపడుతున్నాయి. దీంతో తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయి. గాలి దుమ్ముల సమయంలో ప్రయాణికులు ప్రణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సిన దుస్థితి ఏర్పడింది. గత 25 సంవత్సరాల క్రితం రహదారికి ఇరువైపులా నాటిన మొక్కలు ఇప్పుడు కాస్తా మహావృక్షాలుగా ఎదిగాయి. కాల క్రమేణా అవికాస్త ఎండిపోయి మనులుగా మారాయి. ఇప్పుడు ఆ రహదారుల్లో యమపాశాల్లా తయారయ్యాయి. ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని ప్రజలు భయభ్రాంతులకు గురౌతున్నారు. మండలంలోని వెంకటగిరి, ముదిగొండ పారిశ్రామికప్రాంతం, వెంకటాపురం, గోకినేపల్లి గ్రామాలకు ఇరువైపులా ప్రధాన రహదారికి వందల సంఖ్యలో చెట్లున్నాయి. వాటిల్లో దాదాపుగా 20 వరకు పూర్తిగా ఎండిపోయి ఉన్నాయి.

ఎండిన వృక్షాలతో ఇబ్బందులు..

పమాదాలు జరిగినప్పుడు అధికారులు హడావుడి చేసేదానికన్న, ఎండిపోయిన ప్రమాదకరంగా ఉన్న వృక్షాలను తొలగించాలని ఆలోచన కూడా చేయడం లేదని వాహనదారులు వాపోతున్నారు. నీడ చెట్ల మధ్య ఎండిన చెట్టు ఉండడంతో వానాకాలంలో పెద్ద పెద్ద గాలులకు మీద పడే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇకనైనా ఆర్అండ్‌బీ జిల్లా అధికారులు స్పందించి ఎండిన వృక్షాలను తొలగించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

క్షతగాత్రులవుతున్న వాహనదారులు..

గత ఏడాది క్రితం గాలి దుమారానికి, వర్షాలకు రహదారి వెంట ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనదారులపై కొమ్మలు పడి క్షతగాత్రులు అయ్యారు. మరికొంతమంది తృటిలో తప్పించుకున్నారు. కాగా కొన్ని చెట్ల కొమ్మలు రోడ్డుకు అడ్డంగా పడడంతో వాహనాల రాకపోకలు నిలిచాయి. ఈ విషయమై పలుమార్లు ప్రజాప్రతినిధులు, అధికారులకు హెచ్చరించినా ఫలితం లేకుండా పోయింది. కొందరు ఫిర్యాదు చేసి, వినతిపత్రాలు ఇచ్చినా సంబంధిత అధికారులకు తమకు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు.

మానులు తొలగించాలి..



ఖమ్మం నుంచి ముదిగొండ వరకు రహదారికి ఇరువైపులా ఎండిపోయిన చెట్లతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. వాటిని అధికారులు తొలగించాలి. పలు సందర్భాల్లో ఆ చెట్లకింద నిలుచున్న, వాహనాలు ఆపిన వారికి గాయాలైన సంఘటనలు చాలానే ఉన్నాయి. వానాకాలంలో కొమ్మలు విరిగి కరెంట్ వైర్లపై, రహదారులపై పడి అంతరాయం ఏర్పడుతుంది. కావున అధికారులు వాటిని తొలగించాలి.

– వాగదాని భద్రమ్మ, ముదిగొండ

అధికారులు పట్టించుకోవడం లేదు..



నిత్యం రద్దీగా ఖమ్మం – కోదాడ ప్రధాన రహదారి పక్కనే ప్రమాదకరంగా ఉన్న ఎండిన చెట్లను తొలగించాలని పలుమార్లు అధికారులకు వినతులు అందించినా స్పందించడం లేదు. ఈ గాలి వానలకు ఏ ప్రమాదం జరిగినా బాధ్యత వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రమాదాలు జరిగిప్పుడు వచ్చే కంటే జరగక ముందు మానులను తొలగించడం మేలు. అధికారులు పట్టించుకోవాలి.

– కొమ్మినేని రమేష్‌బాబు, గోకినేపల్లి

బాలల పరిరక్షణకు కృషి చేయాలి



మాట్లాడుతున్న సీడీపీఓ శారదా శాంతి

ఎర్రుపాలెం: సమాజంలో బాలల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని సీడీపీఓ శారదా శాంతి తెలిపారు. గురువారం మండలపరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఐకేపీ సభ్యులతో జరిగిన బాలల పరిరక్షణ నూతన మండల కమిటీ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. సమాజంలో మైనర్ బాలికలకు వివాహాలు జరగకుండా అవగాహన కల్పించాలన్నారు. ఏ సమస్యలతోనైనా బాలలు ఇబ్బంది పడుతున్నారో వాటి పైనే దృష్టి పెట్టి పరిష్కరించాలన్నారు. 18 సంవత్సరాల లోపు పిల్లలను పనుల్లో పెట్టకూడదని, వారితో వెట్టి చాకిరీ చేయించుకుంటే చట్టపరంగా కేసులు నమోదు చేయాలని సూచనలు చేశారు. కమిటీ చైర్మన్ ఎంపీపీ దేవరకొండ శిరీష, కమిటీ సభ్యులు తహసీల్దార్ తిరుమలాచారి, ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఏసీడీపీఓ కృష్ణశ్రీ, బాలల రక్షణ జిల్లా కమిటీ సభ్యురాలు యశోద, ఎంఈఓ ప్రభాకర్‌రావు, సూపర్‌వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

వైరాలో వేసవి క్రీడా శిక్షణ

వైరా: వైరాలోని ఇండోర్ స్టేడియంలో బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ క్రీడలకు గాను ప్రత్యేక వేసవి శిక్షణా శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా యువజన, క్రీడల శాఖాధికారి యం.పరంధామరెడ్డి తెలిపారు. గురువారం వైరాలోని ఇండోర్ స్టేడియాన్ని ఆయన పరిశీలించి వేసవి శిబిరం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ప్రతి రోజూ సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు క్యాంపు నిర్వహించబడుతుందని తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ఇండోర్ స్టేడియం వద్ద కానీ, 77290 80587 నంబర్‌ని కానీ సంప్రదించాలని తెలిపారు.

ఎమ్మెల్యేను విమర్శించే అర్హత లేదు..

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి నియోజకవర్గ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం పాటుపడుతున్న ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యను విమర్శించే అర్హత కాంగ్రెస్ నాయకుడు మానవతారాయ్‌కు లేదని ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు అన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ మానవతారాయ్ తనకు కుదిరినప్పుడు వచ్చివెళ్తారని విమర్శించారు. కానీ సండ్ర మాత్రం నిరంతరం ప్రజల మధ్యలోనే ఉంటారని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మానవతారాయ్‌పై చర్యలు తీసుకోవాలని సీఐ కరుణాకర్‌కు ఫిర్యాదు అందజేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, నాయకులు మట్టా ప్రసాద్, ఎస్.కే.చాంద్‌పాషా, నడ్డి ఆనందరావు, రఘు, నర్సింహారావు, అంకమ రాజు, గఫార్, పవన్, నరుకుళ్ల శ్రీను, ఎస్.కే.నాగుల్ మీరా, అప్పారావు పాల్గొన్నారు.

ఘనంగా ఆర్‌సీఎం చర్చి వార్షికోత్సవం



దివ్యసత్ప్రసాదం స్వీకరించిన బాలలతో బిషప్ బాల

వైరా: స్థానిక పునీత కార్మిక జోజప్ప దేవాలయ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఖమ్మం అపోస్తులిక పీఠాధిపతి బిషప్ ఉడుముల బాల హాజరై దివ్యబలి పూజ సమర్పించారు. చిన్నారులకు ప్రథమ దివ్య సత్ప్రసాదం, భద్రమైన అభ్యంగనం అందించారు. కార్మిక జోజప్ప నీతి మంతుడని ప్రభువు మార్గాన్ని పాటించి పునీతుడయ్యాడని పేర్కొన్నారు. అంతకు ముందు బిషప్‌ను సంఘస్తులు కోలాట నృత్యాలతో, మేళ తాళాలతో ఊరేగింపుగా తీసుకొచ్చి పాలాభిషేకం చేశారు. మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ బిషప్‌కు బొకే అందజేసి స్వాగతం పలికారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విచారణ గురువు ఫాదర్ అరుశ్ ప్రకాశం, ఫాదర్లు శ్రీకాంత్, థామస్, శాంతకుమార్, ఛార్లెస్, రాజు, సునీల్, జోజిరెడ్డి, ఫ్రాంక్లిన్, జాన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠ



ఆలయం వద్ద ధ్వజస్తంభం ప్రతిష్ఠిస్తున్న దృశ్యం

మధిర: మండలంలోని సిరిపురం గ్రామంలో శ్రీ భక్తాంజనేయ స్వామి నూతన దేవాలయ, ధ్వజస్తంభ, విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవం గురువారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మధిర మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు చావా వేణు, బీఆర్ఎస్ మధిర నియోజకవర్గ యువజన నాయకులు కూనా నరేందర్ రెడ్డి, గుర్రాల పెద్ద సైదిరెడ్డి తదితరులు ప్రారంభించారు. ఈ వేడుకలో భక్తులు వేలాది సంఖ్యలో పాల్గొన్నారు.

జలగం వెంగళరావుకు ఘన నివాళులు



సత్తుపల్లి: వెంగళరావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మున్సిపల్ చైర్మన్ మహేష్

సత్తుపల్లి/ తల్లాడ/ కల్లూరు/ పెనుబల్లి: ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి సర్దార్ జలగం వెంగళరావు జయంతిని శనివారం సత్తుపల్లి, తల్లాడ, కల్లూరు, పెనుబల్లి మండలాల్లో ఘనంగా నిర్వహించారు. సత్తుపల్లి పట్టణంలోని జేవీఆర్ పార్కు వద్ద గల జలగం వెంగళరావు కాంస్య విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కోటూరి మానవతారాయ్, డాక్టర్ మట్టా దయానంద్, రాగమయిలు వేర్వేరుగా పూలమాలలు వేసిని ఘనంగా నివాళులర్పించారు. తల్లాడలోని స్థానిక రింగ్ రోడ్డు సెంటర్లో వెంగళరావు చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలేసి నివాళులర్పించారు. కల్లూరులో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్దబోయిన దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో పీసీసీ సభ్యుడు బైరెడ్డి మనోహర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని వెంగళరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. పెనుబల్లిలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు చెలకాని రాజాబాబు ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు జలగం చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమాలల్లో కాంగ్రెస్ నాయకులు సాల్మన్‌రాజు, కృష్ణ, వెంకటేశ్వరరావు, పెద్దిరాజు, శ్రీనివాసరావు, కుమారి, వెంకటాచారి, శ్రీనివాసరావు, కమల్‌పాషా, రాజేంద్రప్రసాద్‌రెడ్డి, ఆనందజగపతిరావు, జానీ, రమేష్, బాబురావు, రఘుపతిరెడ్డి, కిరణ్, కృష్ణారావు, నాగిరెడ్డి, నరసింహారావు, చలపతిరెడ్డి, రవీంద్ర, రాష్ట్ర ఎస్సీ డిపార్ట్‌మెంట్ కన్వీనర్ కిరణ్‌కుమార్, శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ లక్ష్మణరావు, గోపాలస్వామి, పుల్లారావు, జనార్దన్, నరేంద్ర, చుక్కా, భాస్కర్‌రావు, కృష్ణ, కృష్ణారెడ్డి, అమీరుద్దీన్, అప్పిరెడ్డి, శ్రీను, విజయారావు, ప్రముఖ న్యాయవాది రామ్‌నరసింహారావు, రామారావు, కృష్ణయ్య, సీతారాములు, శ్రీను, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలి



ముదిగొండ: మాట్లాడుతున్న ఎంపీపీ హరిప్రసాద్



పెనుబల్లి : పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఉద్యోగులు

ముదిగొండ: ప్రతి ఒక్కరూ విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలని ఎంపీపీ సామినేని హరిప్రసాద్ పేర్కొన్నారు. ముదింగొండలోని రైతువేదికలో విద్యుత్ భద్రతా వారోత్సవాలు గురువారం విద్యుత్ అధుకారులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. విద్యుత్‌ను తమ అవసరాలకు అనుగుణంగా వాడుకోవాలని, విద్యుత్ వాడకం పట్ల జాగ్రత్తగా ఉండి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని అన్నారు. అనంతరం జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ ఏ.సురేందర్ మాట్లాడుతూ.. గ్రామాల్లో రైతులు పొలాల వద్ద విద్యుత్ మోటార్లకు స్టార్టర్లను అమర్చుతున్నారని, వాటిని వాడడం వలన విద్యుత్ సరఫరాలో తరచూ లోపాలు ఏర్పడతాయని అన్నారు. ఇళ్లల్లో బట్టలు ఆరవేసేందుకు జీఐ వైర్‌ను వాడి వాటిపై తడి బట్టలను వేయడం వలన విద్యుత్ సరఫరాతో ప్రమాదాలు జరుగుతున్నాయని, అలా చేయకుండా జాగ్రత్త పడాలని సూచించారు. సెల్‌ఫోన్ చార్జింగ్ చేస్తూ మాట్లాడడం చాలా ప్రమాదకరమని అన్నారు. నాణ్యమైన విద్యుత్ పరికరాల వాడకం వల్ల విద్యుత్‌ను ఆదా చేయవచ్చని పేర్కొన్నారు. ఎలాంటి విద్యుత్ ప్రమాదాలు జరిగినా మీ దగ్గరలో ఉన్న విద్యుత్ ఆఫీస్‌కు సమాచారం అందించాలన్నారు. సిబ్బందికి పలు సలహాలు, సూచనలు చేశారు. సమావేశంలో డివిజనల్ ఇంజనీర్ సీహెచ్ నాగేశ్వరరావు, ఏడీఈ బి.భీంసింగ్, ముదిగొండ, పమ్మి ఏఈలు శ్రీనివాస్, వి.నారాయణ, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

జాగ్రత్త వహించాలి.

పెనుబల్లి : విద్యుత్ వినియోగదారులు, రైతులు విద్యుత్ ప్రమాదాల పట్ల జాగ్రత్త వహించాలని విద్యుత్‌శాఖ ఏడీఈ ఎం.యాదగిరి పేర్కొన్నారు. గురువారం విద్యుత్ భద్రత వారోత్సవాల కార్యక్రమం పెనుబల్లి 33/11 కేవీ సబ్ స్టేషన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఈ మాట్లాడారు. కార్యక్రమంలో విద్యుత్‌శాఖ ఏఈ రవితేజ, జెడ్పీటీసీ సభ్యుడు చెక్కిలాల మోహన్‌రావు, పెనుబల్లి ఎంపీటీసీ నిరంజన్ గౌడ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, విద్యుత్‌శాఖ, విద్యుత్ వినియోగదారులు పాల్గొన్నారు.

విద్యుత్ చాలా విలువైనది..

ఏన్కూరు: విద్యుత్ చాలా విలువైనదని, పొదుపుగా వినియోగించుకోవాలని విద్యుత్‌శాఖ ఏడీ ఖాదర్ బాబా తెలిపారు. స్థానిక సబ్‌స్టేషన్‌లో శుక్రవారం విద్యుత్ భద్రత వారోత్సవాలలో భాగంగా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఈ వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

‘కంటి వెలుగు’ను సద్వినియోగం చేసుకోవాలి



వైరారూరల్: కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు



తల్లాడ: ముద్దునూరులో.. వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న భద్రరాజు

వైరారూరల్: కంటి వెలుగు వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ నంబూరి కనకదుర్గ అన్నారు. గురువారం మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో ఏర్పాటు చేసిన రెండో విడత కంటి వెలుగు వైద్య శిబిరాన్ని జెడ్పీటీసీ ప్రారంభించారు. అనంతరం శిబిరంలో వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించిన అవసరమైన వారికి కళ్లద్దాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ శ్రీదేవి, సర్పంచ్ అమ్మిక రామారావు, ఉప సర్పంచ్ మల్లు రామకృష్ణ, కంటి వైద్యులు డాక్టర్ శ్యాంబాబు, పంచాయతీ కార్యదర్శి భారతి, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సువర్ణలత, సీతారాములు, ధనలక్ష్మి, కవిత, ఆదిలక్ష్మి, కృష్ణవేణి పాల్గొన్నారు.

ముద్దునూరులో..

తల్లాడ: మండలంలోని ముద్దునూరులో గురువారం కంటి వెలుగు కార్యక్రమాన్ని వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దూపాటి భద్రరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశానికే ఆదర్శంగా కంటి వెలుగు నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో కుర్నవల్లి సొసైటీ చైర్మన్ అయిలూరి ప్రదీప్‌రెడ్డి, ఎంపీటీసీ ఆదూరి వెంకటేశ్వర్లు, అంబేడ్కర్, నల్లబోతు రామారావు, గుమ్మడి సాంబశివరావు, ఖమ్మంపాటి కృష్ణమూర్తి పాల్గొన్నారు.

యజ్ఞనారాయణపురంలో..

కల్లూరు రూరల్: మండలంలోని యజ్ఞనారాయణపురంలో గురువారం కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ బీరవెల్లి రఘు, జెడ్పీటీసీ కట్టా అజయ్‌కుమార్, సర్పంచ్ సూర్యనారాయణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు ఇస్రాత్ తపస్సు, సౌజన్య, సూపర్‌వైజర్ శ్రీకర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగశేష్రా రెడ్డి, ఏఎన్ఎంలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కల్లూరురూరల్: కంటి వెలుగు ప్రారంభిస్తున్న దృశ్యం

కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్ష



రిలే నిరాహార దీక్షల్లో పాల్గొన్న ఎంఎస్‌పీ, ఎమ్మార్పీఎస్ నాయకులు

సత్తుపల్లిరూరల్: దళిత బంధు పథకంలో టీఆర్ఎస్ ఎమ్మెల్యేల అవినీతిని వ్యతిరేకిస్తూ సత్తుపల్లి తహసీల్ ఎదుట ఎంఎస్‌పీ, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం మూడో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా నాయకులు కొలికపోగు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. దళితబంధులో అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేల చిట్టా తన వద్ద ఉందని చెప్పిన సీఎం కేసీఆర్ ఆ ఎమ్మెల్యేలను బహిరంగ పరచాలన్నారు. అదే విధంగా ఈ నెల 13న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లోని కలెక్టరేట్లను ముట్టడిస్తామన్నారు. అక్రమాలకు పాల్పడిన ఎమ్మెల్యేలను సస్పెండ్ చేసి వారి వద్ద నుంచి లబ్ధిదారులకు దళితబంధు ఇప్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పీ, ఎమ్మార్పీఎస్ నాయకులు జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు, గోళ్లమూడి శ్రీనివాసరావు, గొల్లమందల ముత్తారావు, పరిగడుపు లక్ష్మణ్, తాళ్ల అర్జున్, రాఘవ, కోట ప్రసాద్, మారకాల మోసియ, తగరం మరియమ్మ, సుగుణమ్మ, లేయమ్మ, తిరుపతమ్మ పాల్గొన్నారు.

ఏడో రోజుకు చేరిన జేపీఎస్‌ల సమ్మె



బోనకల్: సంఘీభావం తెలిపి మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు



ఏన్కూరు: పంచాయతీ కార్యదర్శులకు సంఘీభావం తెలుపుతున్న సీపీఎం నాయకులు

బోనకల్: జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కారానికి చేస్తున్న సమ్మె గురువారానికి ఏడో రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మల్లు నందిని, పైడిపల్లి కిషోర్, బందం నాగేశ్వరరావు, కర్నాటి కోటి, నాగేశ్వరరావు, దుర్గారావు, బద్రూ నాయక్ సంఘీబావం తెలిపారు.

ఏన్కూరు: మండలంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట జేపీఎస్‌లు చేపట్టిన సమ్మెకు సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు భూక్యవీరభద్రం సంఘీభావం తెలిపారు. ప్రభుత్వం వారి సమస్యలు పరిష్కరించకపోతే పోరాటం ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు రాములు, లెనిన్ పాల్గొన్నారు.

ఎర్రుపాలెం: మండలకేంద్రంలో చేపట్టిన కార్యదర్శుల సమ్మెకు పీఆర్‌టీయూ కమిటీ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రంగారావు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, మండల కమిటీ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు సంగిరెడ్డి, బాలకృష్ణ, నాయకులు జంగా గురునాధరెడ్డి, ఫిలిప్, లింగయ్య, బాబురావు, లక్ష్మారెడ్డి, గిరిబాబు, నాగభూషణ్ రెడ్డి తదితరులున్నారు.

కొణిజర్ల: తమను రెగ్యులర్ చేయాలని సమ్మె చేస్తున్న జేపీఎస్‌లకు సర్పంచ్ సూరంపల్లి రామారావుతో పాటు సీపీఐ ఎంఎల్ ప్రజా పంథా, ఐఎఫ్‌టీయూ నాయకులు షేక్ లాల్‌మియా, పాశం అప్పారావు, డి.శ్రీనివాసరావులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కొణిజర్ల ప్రొద్దుటూరు క్రాస్ రోడ్డులో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రవీందర్‌లాల్, రవి, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

చింతకాని: మండల కేంద్రంలోని పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్ రెడ్డి మద్దతు తెలిపి మాట్లాడారు. సంఘీబావం తెలిపిన వారిలో జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మల్లు నందిని, నాయకులు పాల్గొన్నారు.

కారేపల్లి: గ్రామ క్యాదర్శులను రెగ్యులర్ చేయాలని ఏఐటీయూసీ జిల్లా బృందం సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ క్రమంలో జేపీఎస్‌లు ముగ్గులు వేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, సీపీఐ మండల కార్యదర్శి రామస్వామి, సహాయ కార్యదర్శి సుధాకర్, వెంకటేశ్వర్లు, నర్సయ్య, మల్లేష్, మాంగు, బన్సిలాల్, హరిసింగ్, గ్రామ కార్యదర్శుల సంఘం నాయకులు తిలక్‌కిషోర్, నిరంజన్, సురేష్, ప్రేమ్‌కుమార్, ప్రవీణ్, నరేష్, కుమార్, రవి కుమార్, దేవి, సీమశ్రీ, రోజా, యాకలక్ష్మి, లోకేశ్వరీ, అనురాధ, లావణ్య పాల్గొన్నారు.

ముదిగొండ: ముదిగొండలో జేపీఎస్‌లు తమను క్రమబద్ధీకరించాలని ముగ్గులు వేసి, ఆకుల్లో తమ సమస్యలను క్రోడీకరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు యాకుబ్‌పాషా, ప్రధాన కార్యదర్శి అలీ, కోశాధికారి రాంబాబు, నరేష్, భద్రం, సతీష్, వెంకటేష్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వైరారూరల్: వైరాలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట తమ ఉద్యోగాలను రెగ్యూలరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ.. జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నిరసన చేపట్టారు. సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె కొనసాగిస్తామన్నారు.

కల్లూరు రూరల్: కల్లూరులో స్థానిక ఎంపీడీఓ ఆవరణలో జేపీఎస్‌ల చేపట్టిన సమ్మెకు కాంగ్రెస్ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దుర్గా ప్రసాద్, నాయకులు కిరణ్, శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ లక్ష్మణరావు, గోపాలస్వామి, పుల్లారావు, కృష్ణ, జనార్దన్, భాస్కర్‌రావు, టి.కష్ణ, బికృష్ణ, రమేష్, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.